# బతుకమ్మ

3 డిసెంబర్ 2023


index

## లోపలి కమ్మల్లో..

### కవర్ స్టోరీ




| | |
|---|---|
| మీ నిర్ణయం.. మీ జీవితం! | 8 |
| స్కోప్ ఉంది బ్రో! | 5 |
| నయా మాల్.. | 7 |
| కథ.. | 16 |
| జాయ సేనాపతి.. | 22 |



కార్వాన్ కబుర్లు 13


# అబ్బాయి-అమ్మాయి

**ఆత్మీయ వాక్యం**



మన పెంపకంలో మగపిల్లలకు చాలా అపకారం చేశామేమో. మగతనం అనే పదానికి చాలా సంకుచితమైన అర్థం చెప్పి వాళ్లలోని మానవత్వాన్ని కుదించేశామేమో. 'మగతనం' అనే చిన్నపాటి పంజరంలో బంధించేశామేమో! సాధారణ భాషలో చెప్పాలంటే.. మగపిల్లలు 'కఠినం'గా ఉండాలి. కాలేజీలో ఒక అమ్మాయీ, ఒక అబ్బాయీ బయటకి వెళ్లారనుకోండి. ఇద్దరూ ఇరవైలోపు వాళ్లే. ఇద్దరికీ తల్లిదండ్రులిచ్చే జేబు ఖర్చు స్వల్పం. అయినా బిల్లు మాత్రం అబ్బాయే కట్టాలి.. తన పురుషత్వం నిరూపించుకోడానికి. (అబ్బాయిలే తల్లి తండ్రుల దగ్గర్నుంచీ అప్పుడప్పుడూ డబ్బులు ఎందుకు కొట్టేస్తారో అని మనం ఆశ్చర్యపడతాం కదా!) డబ్బుకు, మగతనానికి లంకె పెట్టకుండా పిల్లల్ని పెంచితే ఎలా ఉంటుంది? అబ్బాయిలే డబ్బు ఖర్చు పెట్టాలని కాకుండా.. ఎవరిదగ్గర ఎక్కువ వుంటే వాళ్లు ఖర్చు పెట్టవచ్చు అని నేర్పితే ఎలా ఉంటుంది? వాళ్లకు అనూచానంగా వచ్చిన అనుకూలతల వల్ల ఇప్పుడు కూడా మగపిల్లల దగ్గరే ఎక్కువ డబ్బు ఉంటుంది. అయితే మనం పిల్లల్ని గతంలో కన్నా భిన్నంగా పెంచితే, ఒక యాభై ఏళ్ల తరువాతో, వందేళ్ల తరువాతో మగపిల్లలు డబ్బు విషయంలో తమ మగతనాన్ని నిరూపించుకో నవసరం వుండదేమో! మనం మగపిల్లలకి చేసే తీవ్రమైన హాని ఏమిటంటే.. వాళ్లు కఠినంగా ఉండాల్సిందేనని నూరిపొయ్యడం. వాళ్ల అహాలను బహుసున్నితంగా మలచడం. ఒక పురుషుడిని ఎంత కఠినంగా ఉండాలని బలవంతపెడతామో అతని అహం అంత బలహీనంగా తయారవుతుంది. ఈ బలహీనమైన అహాలను సంతృప్తిపరచడమే ధ్యేయంగా ఆడపిల్లల్ని తయారు చేసి, వాళ్లకి కూడా హాని చేస్తున్నాం. ఆడపిల్లలు తమకి తాము కుంచించుకుపోయేలా, మరుగుజ్జుల్లా మారిపోయేలా తయారు చేస్తున్నాం.

> **డబ్బుకు, మగతనానికి లంకె పెట్టకుండా పిల్లల్ని పెంచితే ఎలా ఉంటుంది? అబ్బాయిలే డబ్బు ఖర్చు పెట్టాలని కాకుండా ఎవరిదగ్గర ఎక్కువ ఉంటే వాళ్లు ఖర్చు పెట్టవచ్చు అని నేర్పితే ఎలా ఉంటుంది? వాళ్లకు అనూచానంగా వచ్చిన అనుకూలతల వల్ల ఇప్పుడు కూడా మగపిల్లల దగ్గరే ఎక్కువ డబ్బు ఉంటుంది.**

● **చిమమండా న్గోజి అడిచె**
ఫెమినిస్ట్ మేనిఫెస్టో-ప్రసంగాలు
(అనువాదం: పి.సత్యవతి)

ఈ సంచికపై మీ అభిప్రాయాలను మాకు తెలియజేయండి.


పోస్టు ద్వారా

**బతుకమ్మ, నమస్తే తెలంగాణ, 8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.**

ఈ-మెయిల్ : sunmag@ntnews.com